# మన విశ్వం

1. అంతరిక్షంలో ఉండే ధూళి, వాయు మేఘాలను ఏమంటారు?

జ. నిహారికలు (nebulae)

2. నక్షత్రవీధి (గెలాక్సీ) అంటే?

జ. నక్షత్రాల గుంపు

3. మనం నివసించే నక్షత్రవీధి సముదాయాన్ని ఏమంటారు ?

జ. పాలపుంత లేక ఆకాశ గంగ

4. కాంతి సంవత్సరం విలువ ?

జ. $9.3 \times 10^{12}$ కి.మీ

5. ఆండ్రోమెడా అనేది మనకు సమీపంలో ఉన్న ?

జ. నక్షత్రవీధి

6. సూర్యుని నుంచి కాంతి, భూమికి ఎన్ని నిమిషాల్లో ప్రసరిస్తుంది?

జ. 8.3 నిమిషములు

7. సూర్యుని తరువాత, భూమికి అతి దగ్గరి నక్షత్రం ?

జ. ప్రోక్సీమా సెంటావ్రి(proxima centavri)

8. కాస్మిక్ సంవత్సరం అంటే?

జ. పాలపుంతలోని నక్షత్రాలు, పాలపుంత కేంద్రం చుట్టూ ఒక పరిభ్రమణం పూర్తిచేయడానికి పట్టేకాలం. దీని విలువ $225 \times 10^{6}$ సంవత్సరాలు.

9. గెలాక్సీలు ఓ దాని నుంచి ఒకటి దూరమవుతూ అత్యంత వేగంతో విస్తరణ చెందుతాయని నిరూపించిందెవరు?

జ. హబుల్ (1929)

10. విశ్వం వ్యాకోచ పదార్థం మొదట విస్ఫోటనం చెందినపుడు బిలియన్ల వాయు పదార్థ దీవులు అంతరిక్షంలో ఏర్పడ్డాయి. వీటిని మాతృక నక్షత్ర వీధులు లేదా?
జ. ప్రొటో గెలాక్సీస్ అంటారు

11. ఇప్పటివరకు కనుగొన్న నక్షత్రాలలో అతి పెద్దది?
జ. ఎప్సిలాన్ అరిగా

12. నక్షత్రానికి ఉండే ఏ శక్తి వల్ల గ్రహాలు పరిభ్రమిస్తాయి?
జ. గురుత్వాకర్షణ శక్తి

13. భూమి సూర్యుని సమీప గ్రహాల్లో ?
జ. మూడోది

14. గ్రహాల్లో పరిమాణాన్ని బట్టి అతి పెద్దది ?
జ. బృహస్పతి

15. పరిమాణంలో భూమి ఎన్నవ స్థానం ఆక్రమిస్తుంది?
జ. 5వ స్థానం

16. ఆత్మభ్రమణ కాలం తక్కువగా ఉన్న గ్రహం?
జ. బృహస్పతి

17. కక్ష్యలో భూమి వేగం ?
జ. 29.8 కి.మీ/సె

18. గ్రహాల్లో అన్నిటికంటే ప్రకాశంగా కనిపించే గ్రహం ?
జ. శుక్రుడు

19. ఎరుపు రంగులో ఉండే గ్రహం ?
జ. అంగారకుడు

20. హేలీ తోకచుక్క ఎన్ని సంవత్సరాల కొకసారి సూర్యునికి చేరువగా వస్తుంది?

జ. 76

21. ఇటీవల ఏ సంవత్సరంలో హేలీ తోకచుక్క కనిపించింది?

జ. 1986

22. గ్రహ గోళాల్లో అతిపెద్దది?

జ. సెరెస్

23. గ్రహాలు సాధారణంగా సూర్యునిచుట్టూ ఏ కక్ష్యల్లో తిరుగుతాయి?

జ. దీర్ఘవృత్తాకార కక్ష్యలు

24. ఉపగ్రహాలు అన్నింటికన్నా ఎక్కువగా ఉన్న గ్రహం ________

జ. శని

25. రాశి చక్రంలో ________ రాశులు ఉన్నవి

జ. పన్నెండు (12)

26. అన్నిటి కంటే అతిపెద్ద తారాగణం ?

జ. హైడ్రా

27. భూమ్యాకర్షణ శక్తిని అధిగమించడానికి రాకెట్‌కు ఉండవలసిన వేగం ?

జ. 11.2 కి.మీ/సెకను

28. ఉపగ్రహాలను కక్ష్యలో వదలడానికి ఉపయోగించే బహుళదశ రాకెట్‌ను కనుగొన్నది ?

జ. డ్సియోల్కవ్ స్కి

29. వీనస్-13, వీనస్-14, పయోనియర్-10 వాయేజర్-2 మొదలైనవి దేనికి ఉదాహరణలు?

జ. స్పేస్ ప్రోబ్స్

30. ప్రప్రథమంగా రష్యన్ శాస్త్రవేత్తలు ఏ సంవత్సరంలో మానవరహిత స్పుత్నిక్-1 ను అంతరిక్షంలో ప్రవేశపెట్టారు?

జ. 4 అక్టోబర్ 1957

31. మొదటిసారిగా అంతరిక్షంలోకి వెళ్ళిన స్త్రీ ?

జ. వాలంటీనా టెరిస్కోవా

32. మొదటిసారిగా చంద్రునిపై కాలుమోపిన శాస్త్రవేత్తలు ?

జ. నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్, ఎడ్విన్ ఆల్డ్రన్

33. చంద్రునిపై మొదటిసారిగా దిగిన అంతరిక్ష నౌక ?

జ. అపోలో-11

34. అమెరికా శాస్త్రవేతలు చంద్రునిపై కాలుమోపిందెప్పుడు?

జ. 21 జులై 1969

35 చంద్రుని గురుత్వాకర్షణ శక్తి భూమి గురుత్వాకర్షణ శక్తిలో ఎన్నవ వంతు ?

జ. ఆరవ( 1/6)

36. ప్రప్రథమ భారత వ్యోమగామి ?

జ. రాకేశ్ శర్మ

37. రాకేశ్ శర్మను అంతరిక్షంలోకి తీసుకొని పోయిన రోదసీ నౌక?

జ. సోయూజ్ టి-11

38.హబుల్ అంతరిక్ష దూరదర్శిని ఏ గ్రహాలకు సంబంధించిన ఛాయాచిత్రాలను భూమిపైకి పంపింది?

జ. శని, ప్లూటో

39. భారత తొలి కృత్రిమ ఉపగ్రహం ఆర్యభట్టను ఏ సంవత్సరంలో ప్రయోగించారు?

జ. 1975 ఏప్రిల్ 19న

40. రాకేష్ శర్మ అంతరిక్షయానం చేసిన రోజు ?

జ. 1984 ఏప్రిల్ 3

41. కాంతి సంవత్సరం అంటే?

జ. కాంతి ఓ సంవత్సర కాలంలో శూన్యంలో ప్రయాణించే దూరం

42. సూర్య కుటుంబం అంటే?

జ. సూర్యుడు సూర్యుని చుట్టూ తిరిగే గ్రహాలు, ఉపగ్రహాలు, ఆస్టరాయిడ్స్ అనే గ్రహ శకలాలు, తోకచుక్కలను, కలిపి సూర్యకుటుంబం అంటారు.

43. గ్రహాలన్నింటిలో చిన్న గ్రహం ?

జ. బుధుడు

44. చాలా ఎక్కువ గ్రహ శకలాలు ఏ ఏ గ్రహానికి మధ్యలో ఉన్నాయి?

జ. కుజ, బృహస్పతి

45. ఏ గ్రహం మీద రాళ్ళమధ్య జీవం ఉండటానికి అవకాశం ఉందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు?

జ. కుజ గ్రహం

46. భూమి ఆత్మభ్రమణ చలనం వల్ల ఏర్పడేవి?

జ. రాత్రి, పగలు

47. నక్షత్రాలలో ఎక్కువ పరిమాణంలో ఉన్న వాయువులు ?

జ. హైడ్రోజన్, హీలియం

47. నక్షత్రాల శక్తికి కారణం ?

జ. కేంద్రక సంలీనం(Nuclear fusion)

48. ధృవ నక్షత్ర స్థానాన్ని దేని సహాయంతో తెలుసుకోవచ్చు?

జ. సప్తర్షి మండలం(గ్రేట్ బేర్)

SAKSHI

49. ఓ సంవత్సరంలో నక్షత్రాల మధ్య గమనించే సూర్యుడి గమన మార్గాన్ని ఏమంటారు?

జ. ఎక్లిప్టిక్

50. అంతరిక్షం నుంచి భూమిపైకి పడిపోతున్న రాళ్ళు, ఖనిజాలను ఏమంటారు?

జ. ఉల్కలు

51. హేలీ తోకచుక్క మళ్లీ కన్పించే సంవత్సరం ?

జ. 2062

52. జూలై 1994లో బృహస్పతి గ్రహాన్ని ఢీ కొట్టిన తోకచుక్క ?

జ. షూమేకర్- లేవీ- 9

53. సూర్యునికి, భూమికి మధ్య దూరాన్ని ఏమంటారు?

జ. ఖగోళ ప్రమాణం

54. 1 ఖగోళ ప్రమాణం?

జ. $1.496 \times 10^{11}$ మీ.

55. పార్‌సెక్ కు ప్రమాణం?

జ. దూరం

56. పారసెక్ ఎన్ని కాంతి సంవత్సరాలకు సమానం?

జ. 3.26

57. మహాసముద్రాల అడుగులోని ఎక్కువ భాగం ఏ శిలలతో తయారైంది?

జ. బసాల్ట్

58. భూగర్భ శాస్త్రవేత్తలు దేని ఆధారంగా భూమి వయసు 4.5 బిలియన్ సంవత్సరాల కంటే ఎక్కువని అంచనా వేశారు?

జ. రేడియో యాక్టివ్ డేటింగ్

59. భూమి పొరలుగా వ్యవస్థీకరించడాన్ని ఏమంటారు?

జ. డిఫరన్సియేషన్

60. కరిగిన శిలాద్రవం భూమిలో ఉన్నప్పుడు ఏమంటారు?

జ. మాగ్మా

61. పూర్వ జీవుల శిధిల శిలారూపాన్ని ఏమంటారు?

జ. శిలాజం

62. భూగర్భంలోకి పోయే కొలది పీడనం, ఉష్ణోగ్రత ఏవిధంగా మారుతాయి?

జ. పీడనం, ఉష్ణోగ్రత రెండూ పెరుగుతాయి

63. భూ కేంద్రక సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన శాస్త్రవేత్త?

జ. టాలెమి

64. సూర్యకేంద్రక సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన శాస్త్రవేత్త?

జ. కోపర్నికస్

65. కెప్లర్ నియమాన్ని బట్టి గ్రహం సూర్యుని చుట్టూ ఏ కక్ష్యలో తిరుగుతుంది?

జ. దీర్ఘవృత్తాకార కక్ష్య

66. ఆధునిక ఖగోళశాస్త్ర పితామహుడు ?

జ. గెలిలియో

67. గురుత్వాకర్షణ బలం దేన్ని కలిగి ఉంటుంది?

జ. దూరవ్యాప్తి (లాంగ్ రేంజ్)

68. దేని వల్ల సముద్రంలో ఆటుపోట్లు సంభవిస్తాయి ?

జ. చంద్రునికి భూమికి మధ్య గురుత్వాకర్షణ బలం వల్ల

69. భూమధ్య రేఖ వద్ద g విలువ ?

జ. కనిష్టం

70. ధృవాల వద్ద g విలువ ?

జ. గరిష్టం

71. భూమికి ఎంత ఎత్తులో భూస్థావర ఉపగ్రహం ఉంటుంది ?

జ. 35,800 కి.మీ

72. భూమి తన సాధారణ భ్రమణవేగం కంటే ఎన్ని రెట్లు ఎక్కువ వేగంతో తిరిగితే భూమధ్యరేఖ వద్ద ఉన్న వస్తువు దృశాభారం సున్నా అవుతుంది?

జ. 17 రెట్లు

73. రెండు వస్తువుల మధ్య ఉండే గురుత్వాకర్షణ బలం ఇతర వస్తువుల ఉనికిపై ?

జ. ఆధారపడి ఉండదు

74. కృష్ణ బిలం అనే భావనను మొదటిసారిగా ప్రసాదించిన శాస్త్రవేత్త ?

జ. జాన్ మిషెల్

75. భూమికి చాలా దగ్గరగా ఉన్న కృత్రిమ ఉపగ్రహం కక్ష్యావేగం ?

జ. 7.92 కి,మీ/సె